


యం.యస్.సాగర్

దాదాపు పదేళ్ళక్రితము శంకరం మాస్టారు మా వూళ్ళోగల హైస్కూలులో టీచరుగా అడుగు పెట్టారు. సన్నగా ఎత్తైన దేహచ్ఛాయతో మెరిసిపోయే శంకరం మాస్టారుకు తెల్లని పంచె, అదే రంగు చొక్కా నిండుదనం చేకూర్చాయి. దాదాపు నలభై అయిదు సంవత్సరాల వయస్సుగల శంకరం మాస్టారును చూడగానే ఎవరికైనా గౌరవభావము కలుగుతుంది.

ఆయన తన మాటలతో కంటే తన చిరునవ్వుతోనే జవాబు చెప్తుండేవారు మితభాషి. తనమాటలతో ఎవ్వరినీ నొప్పించేవారుకాదు. అంతకు ముందు మా గ్రామానికి యెంతోమంది టీచర్స్ వచ్చిపోయారు. ఎవరిపైనా నాకు శంకరం మాస్టారుపై ఏర్పడినట్టి గౌరవభావము కలుగలేదు. ఆయన ఆదర్శ ఉపాధ్యాయుడు. ఒక్క నిమిషం స్కూలుకు ఆలస్యం పోయేవారుకాదు. పిల్లలకు కష్టపడి చదువు చెప్పేవారు. ఎంత వెనకబడిన పిల్లలైనా ఆయన చేతిక్రిందికి వస్తే చురుకుగా తయారయేవారు. ఏమైనా శంకరం మాస్టారు రాకతో మా గ్రామంలోగల స్కూలుకు క్రొత్తవెలుగు వచ్చినట్లయింది కొద్దికాలంలో గ్రామంలో మంచిపేరుప్రఖ్యాతులు పెరిగిపోయాయి. శంకరంమాస్టారుతో నాకుపరిచయం ఏర్పడటం విచిత్రమనే చెప్పాలి. రెండేళ్ళక్రితం బి. ఏ. పాసయి ఆర్నెల్లపాటు ప్రభుత్వోద్యోగాలకు భగీరథ ప్రయత్నంచేసి ఫలితం దొరకక పిత్రార్జితమైన పది ఎకరాల భూమిని సాగుచేసుకుంటూ జీవనం సాగిస్తున్న నాకు శంకరం మాస్టారును తొలిసారిగా చూడగానే యెందుకో యెనలేని గౌరవభావము కల్గింది. అప్పటి నుండి పని వున్నా లేకపోయినా నిత్యము వారిని కలుసుకొనుట పరిపాటి అయింది. మహాలక్ష్మమ్మగారు కూడా నన్ను ఎంతో ఆప్యాయతతో చూసేవారు. శంకరం మాస్టారు కుటుంబము విషయాలను చూస్తే ఆయనకు యిద్దరు పుత్రసంతానం, ఇద్దరూ వున్నతమైన పదవులలోనే వున్నారు. అయినా శంకరం మాస్టారు తన కుటుంబం గురించి గొప్పగా ఎప్పుడూ చెప్పేవారుకాదు. తన ధర్మాన్ని నిర్వర్తించడంలోనే ఆయన ఎంతో తృప్తిని పొందుచున్నట్లు అగుపడేవారు.

శంకరం మాస్టారు రాకపూర్వం ముఠా తగాదాలతో కొట్టుకుచస్తున్న ఉపాధ్యాయ బృందం శంకరంమాస్టారు రాక ఒక సమస్యగానే తయారయ్యింది ఆయన ఏ పక్షానికి చెందక యీ వ్యవహారాలకు అతీతుడుగా వ్యవహరించేవారు. తన డ్యూటీ తాను నిర్వర్తించడం. విద్యార్థులకు చక్కగా పాఠాలను బోధించడము యివే శంకరం మాస్టారి నిత్య కృత్యాలు. విద్యార్థులలో ఆయనపై ఎనలేని భక్తి విశ్వాసాలు కుదిరినయి.

అయితే శంకరం మాస్టారంటే నిప్పులు గ్రక్కేవాళ్ళు కూడా లేకపోలేదు వాళ్ళలో లెక్కల మాస్టారు నాగరాజు ప్రథముడు. ఆయన ప్రయివేట్లు

పెట్టి డబ్బు పంపకంలో దిట్ట. అసలు శంకరం మాష్టారుపై ఆయనకు యింత కోపము కలగడానికి కూడా కారణము లేకపోలేదు శంకరం మాష్టారు యీ గ్రామం వచ్చిన స్వల్ప కాలములోనే పేద విద్యార్థులకు, క్లాసులో పాఠాలు నేర్చుకోలేక వెనుకబడిపోయిన విద్యార్థులకు తనయింటివద్ద వుచితంగా చదువు చెప్పడము ప్రారంభించారు. అంతటితో విద్యార్థులలో అధిక భాగము ప్రతిరోజు సాయంకాలము శంకరం మాష్టారు యింటిలో కళ కళలాడుతూ కన్పించేవారు దీనితో నాగరాజు విషం క్రక్కాడు. శంకరం మాష్టారును అణగ ద్రొక్కడానికి అనుకూలమైన సమయము కొరకు ఎదురు చూడసాగారు ఇక రెండవవారు పానకాలరావుగారు. ఈయన అదే పాఠశాలలో తెలుగు పండితులుగా వున్నారు. వీరికి తెలుగు బోధించడము ఎలాగో తెలియక పోయినా యితరులపై లేనిపోని పుకార్లు లేవదీసి తగాదాలు సృష్టించడంలో అందెవేసిన చేయి. అందుకే ఆయన తాను తొలిసారిగా స్కూలులో అడుగు పెట్టిన మరు క్షణములోనే తన ఎత్తు ప్రారంభించి టీచర్లను రెండు వర్గాలుగా విభజించారు ఒక వర్గానికి హెడ్‌మాష్టరు వెంకట్రామయ్య నాయుడైతే, మరో వర్గానికి పానకాలరావుగారు రథసారథి ఇలా తన ప్రజ్ఞా విశేషాలతో తన జీవితాశయం నెరవేర్చుకుంటున్న పానకాలరావుగారికి శంకరంమాష్టారు సమస్యగానే తయారయారు తన విషవలయంలో పడకుండా శంకరం మాష్టారు అతీతంగా వుండటం పానకాలరావుగారికి కడుపు కోతగా వుండేది.

ఇక మూడవవారు హెడ్ మాష్టరు వెంకట్రామయ్యగారు ఈయన ఉపాధ్యాయ బృందంలో ఒక పార్టీకి నాయకుడే కాక గ్రామ రాజకీయాలలో కూడా చక్కని పాత్ర వుంది. గ్రామ పంచాయితీ ప్రెసిడెంటు చలమయ్యగారికి యీయన కుడిభుజం చలమయ్యగారి పలుకుబడితో తనకు అనుకూలంగా లేని ఉపాధ్యాయుల నెందర్నో బదిలీ చేయించడమేగాక ఆయన తన రాజకీయ చాతుర్యాన్ని ప్రదర్శించుచున్న ప్రజ్ఞావంతుడు గ్రామంలో గల మోతుబరులను నోరుగలవాళ్ళను చెప్పుకింద తేలులాగా చేస్తున్నాడు వెంకట్రామయ్యగారు. అంతటితో స్కూలు డబ్బు తన ఇష్టప్రకారం స్వప్రయోజనాలకు మంచినీళ్ళ ప్రాయంగా ఖర్చు చేయడం. అప్పుడప్పుడు గ్రామ పెత్తందార్లను పిలిచి చిన్నవిందులు ఏర్పాటు చేయడము విద్యార్థులపక్ష పరీక్షలు పాసుచేయించేందుకు డబ్బు గుంజటం వెంకట్రామయ్యగారి కార్యకలాపాలలో ప్రధానమైనవి ఆయన వెనుక గ్రామములోని అతిరథులందరూ వుండటముచేత స్కూలులో ఆయన కార్యక్రమాలకు ఎదురులేకుండా జరిగిపోతూండేవి అయితే తెలుగు పండితులు పానకాలరావుగారుకూడా మొదట్లో హెడ్మాష్టరు పక్షములో లేకపోలేదు రానురాను డబ్బుపంపకం పంచిన భాగాల పంపిణీలో వీరిద్దరిమధ్య స్పర్థలు ఏర్పడి క్రమక్రమంగా హెడ్మాష్టరుగారికి వ్యతిరేకంగా మారిపోయి మరో పార్టీ స్థాపించి తన యిరవై సంవత్సరాల సర్వీసునంతా కూడదీసుకుని హెడ్మాష్టరుపై ఏ విధంగా పగ సాధించాలని చేసి వున్నారు పానకాలరావుగారు.

మొదట్లో స్కూలు పరిస్థితులు కొంతవరకు శంకరం మాష్టారుకు ఆందోళన కలిగించినా రాను రాను ఆయన ఆ వాతావరణానికి అలవాటుపడిపోయి ఏ విషయములోనూ జోక్యం కలుగజేసుకునేవాడు కాదు

సాంవత్సరిక పరీక్షలు మొదలైనవి. ప్రతి మాష్టారువద్ద ముందుగా రాబోయే ప్రశ్నల వివరములు సేకరించి తన ప్రయివేటు విద్యార్థులను ఉత్తమ శ్రేణిలో పాసు చేయించడానికి పూనుకున్న నాగరాజుకు శంకరం మాష్టారు వ్యవహారంలో పరాజయం కలిగింది. దానితో నాగరాజు పడగ విప్పి కాటువేయడానికి అవకాశము కొరకు ఎదురుచూడసాగారు. పరీక్షలు ముగిసినవి. ఉపాధ్యాయులు పేపర్లు దిద్దటంలో నిమగ్నులైపోయారు. నాగరాజుగారి ప్రయివేటు విద్యార్థులలో పంచాయితీ ప్రెసిడెంటుగారి పుత్రుడు మురళీకృష్ణ ఒకడు. ఆ పిల్లకు అంతస్తులకు అంతులేకపోయినా విద్యలో మాత్రం శూన్యం. నాగరాజుగారి పుణ్యాన వలన యింగ్లీషులో తప్ప అన్ని సబ్జెక్టులలోనూ పాసయ్యే అదృష్టం పొందాడు. అయితే వచ్చిన చిక్కల్లా శంకరంమాష్టారు సబ్జెక్టు యింగ్లీషులో అదేమీ కుదరలేదు. ఇది నాగరాజుకు హెడ్మాష్టరుకు సదవకాశం కల్పించినట్లయింది తా మెలాగూ చెప్పినా మార్కులు వేయడని వారికి ముందుగానే నిర్ధారణ యింది అందుచేతనే యీ దెబ్బతో శంకరం మాష్టారు అనుపుట్టు కూకటి వ్రేళ్ళతో పెకల్చి వేయడానికి మంచి అవకాశము కలిగిందని భుజాలు ఎగురవేశారు

నాగరాజు ఎరిగేట్టుగాని ప్రెసిడెంటు చలమయ్యగారితో యీ వార్తను పూసగ్రుచ్చినట్లు వివరించాడు చలమయ్యకు తన కొడుకు పరీక్షలో ఫెయిలవుతున్నాడంటే పంటిమీద శెగలు తాకినట్లయింది. తన కేదో అప్రతిష్ట అంటుకున్నట్టు వీరావేశంతో ఉగ్రుడైపోయాడు. వెంటనే పాలేరును పిలిచి శంకరం మాష్టారును పున్నపళంగా తాను రమ్మన్నట్లు హుకుం జారీచేశాడు

స్నానంచేసి బట్టలు మార్చుకుంటున్న శంకరం మాష్టారికి వరండాలో "పంతులుగోరూ" అంటూ ఎవరో కేకవేయడంతో తలుపు తీసుకుని వరండాలోకి అడుగుపెట్టారు.

"దండాలండి పంతులుగోరు దొరగారు తమర్ని ఎంటనే రమ్మనమని చెప్పారండి" అంటూ తిరుగు జవాబుకు కూడా నిలబడక వెళ్ళిపోయాడు ప్రెసిడెంటుగారి పాలేరు వెంకన్న. ాధు


## ఏజెంట్లు కావలెను

ఈ క్రింది ప్రదేశములలో "ప్రగతి" సచిత్ర వారపత్రిక వారి స్వంత బాధ్యతపై విక్రయించుటకు ఏజెంట్లు కావలెను.

| | | |
|---|---|---|
| అనంతపూర్ | ఈమని | పాలవంచ |
| కడప | చెఱుకుపల్లి | హుసూనాబాద్ |
| హౌరా | కూచిపూడి | పుంగనూరు |
| ఇందుపల్లి | కోట | పాకాల |
| నాగాయలంక | అవనిగడ్డ | చింతామణి |
| కొండపల్లి | పెదకూరపాడు | శ్రీరామనగర్ |
| మైలవరం | ఆదిలాబాద్ | రాయగడ |
| కైకలూరు | తాపేశ్వరం | మదనపల్లి |
| పెద్దమన్నాడు | సాలూరు | నందబారు |
| మంటాడ | కొత్తవలస | రాయచోటి |
| ఇబ్రహీంపట్నం | పొదిలి | కెసింగ్ |
| సావరగూడెం | చేబ్రోలు | నిడదవోలు |
| వెంట్రప్రగడ | కొడాలి | రాంచి |
| వేటపాలెం | మాజేరు | జంషెడ్‌పూర్ |
| | కోడూరు | |

వివరములకు : మేనేజరు

ప్రగతి సచిత్ర వారపత్రిక

పేట్రియట్ హౌస్, విజయవాడ - 4.

